# అవినీతి రహిత పాలన జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

## ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటాం - తెదేపా పాలనలో రాష్ట్రం అధోగతిపాలైంది - మూడేళ్లల్లో రాష్ట్రం సంక్షేమబాటపటింది - పేదలకు వరం జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం - 242 మందికి శాశ్వత గృహహక్కు పత్రాలు పంపిణీ - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

పెనుకొండ ఆగస్టు 01 ప్రభాతవార్త

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని పంక్షన్ హాల్ నందు జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం లబ్దిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమంలో సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, పెనుకొండ సబ్‌కలెక్టర్ నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం పేదలకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైం దన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత రాష్ట్రాన్ని సంక్షేమ బాటప ట్టించిం దన్నారు. పేదల కష్టసుఖాల్లో ముఖ్యమంత్రి పాలు పంచుకుం టున్నారని, ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. అప్పులతో ఇల్లు నిర్మించుకున్నా వారం దరికీ రుణ విముక్తి కల్పించి, వారికి శాశ్వత హక్కు కల్పించే పథకం పేదలకు ఎంతో ఉపయోగకరం అన్నారు. పెను కొండలో ముప్పైఏళ్లుగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, జెడ్పి టీసీలు, ఎం పిపిలు పాలించారన్నారు. ముప్పై ఏళ్లల్లో వారు చేయలేని అభివృద్ధి కేవలం మూడేళ్లల్లో చేసి చూపిం చామన్నారు. పెనుకొండ పట్ట ణం పరిధిలో 242 మందికి రుణవి ముక్తి కల్పించి, వారికి జగనన్న గృహహక్కు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ ఉమ్మర్‌ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, నందిని జయశం కరరెడ్డి, ఎంపిపి గీతారామ్మోహన్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, ఎంపిడిఓ శివశంకరప్ప, హౌసింగ్ అధికా రులు, నగరపంచాయతీ కమీషనర్ వంశీకృష్ణబార్గవ్, వార్డు కౌన్సి లర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

## - రానున్న కాలంలో మంచి మనస్సుతో వైఎస్ జగన్‌ను దీవించండి - ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 1 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ సిఇఒ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగా ఎన్నికల సమయంలో ఏదో ఇస్తున్నామంటే ఇస్తున్నామని చెప్పి పింఛన్లను పంపిణీ చేయడం కాకుండా ఎన్నికల నియమావళిలో చెప్పిన విధంగా ప్రతి సంవత్సరం పెంచుతూ, ప్రతి ఆరు నెలల కోసి కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా సచివాలయ వాలెంటరీ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా పింఛన్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన 10 పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సింఇల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, గ్రామ సర్పంచు నాగమునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, ఎంపిటిసి-2 ఉమా, ఉపసర్పంచు లక్ష్మినారా యణరెడ్డి, తహశీల్దారు ఈశ్వ రమ్మ, ఎంపిడిఓ నిర్మలాకు మారి, ఈఓఆర్డి శివనారాయ ణరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

# ప్రభుత్వ పథకాలు లబ్దిదారుల దరికి చేర్చినప్పుడే సార్థకత - కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారుల దరికి చేర్చినప్పుడే సార్థకత చేకూరుతుందని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం కదిరి మండలం మొటుకు పల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా మొటుకు పల్లి గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మొదటగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. శిథిలావస్థలో స్తంభాలను తీసివేసి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పోల్స్ మార్చాలని ఆదేశించారు. అలాగే ఇంటి నివేష స్థలాల గురించి పట్టాలు కావాలని ఎమ్మెల్యేని కోరగా విఆర్ఓతో మాట్లాడి పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్రామంలో అక్కడక్కడ వీధులలో సిమెంట్‌రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలుపగా ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని సచివాలయ ఇంజినీర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇతర మౌలిక సవతులతపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడు తూ. రాష్ట్రంలో గత 14 సంవత్స రాలుగా కుంటుపడిన అభివృ ద్ధిని కేవలం ఏడాది కాలంలోనే ముఖ్య మంత్రి జగన్‌మోహ న్‌రెడి డచేసి చూపించారన్నారు. 33 సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి వాటిని అమలు చేసి అర్హులైన లబ్దిదా రుని ఇంటి ముంగిటకు వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పిటిసి రాధాభాయి, వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్, సర్పంచు పోరెడ్డి రూపా, కన్వీ నర్ ప్రకాష్, వైసీపీ నాయాకులు మణికంఠ నాయక్, మీసాల విశ్వనాథ్‌లు పాల్గొన్నారు.



మొటుకు పల్లి కడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

# ఉరవకొండ మండలంలో 200 వరకు పింఛన్ల తొలగింపు..!

## - లబోదిబోమంటున్న వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు - అర్హతలున్నా నిబంధనల పేరుతో అనర్హులను చేశారంటూ ఆవేదన

ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఉరవకొండ మండలంలో దాదాపు 200 పైచీలకు సామాజిక భద్రత పింఛన్ల తొలగింపు తీవ్ర దుమారాన్ని రేపుతోంది. పదుల సంవత్సరాలుగా తీసుకొంటున్న పింఛన్లను నిబంధనల పేరుతో ఏకపక్షంగా తొలగించారని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మండిపడుతున్నారు. వయసు మీదపడి దిక్కులేనివారిగా ఉన్న తమకు పింఛన్లు అన్నం పెడుతున్నాయని ఇలా ఉన్నఫలంగా తొలగించడంతో మా పరిస్థితి ఎంటో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 75 రూపాయలు పింఛన్ వస్తున్నప్పటి నుండి కూడా తాము పింఛన్ తీసుకొంటున్నామని ఇప్పుడు కొత్తగా నిబంధనలు వచ్చాయని చెబుతూ తొలగించడం దారుణమని మాగోడు ఈ ప్రభుత్వానికి తగలక మానదని వాపోతున్నారు. రేషన్‌కార్డులో ఉన్న సభ్యుల్లో ఎవరికో కారు ఉందని, ఇంటికి 300 యూనిట్లకు పైచీలకు కరెంటు వినియోగిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, ఇన్‌కమ్ ట్యాక్సు లు కడుతున్నారని లేనిపోని సాకులు చెబుతూ పింఛన్లు తొలగించారంటున్నారు. అయితే వాస్తవాలు పూర్తీ భిన్నంగా ఉన్నాయని సరైన విచారణ జరుగకుండా మా సంజాయిషీలను సైతం పరిగణిలోకి తీసుకోకుండా ఇలా ఫింఛన్లు తొలగించడం దారుణమంటున్నారు. తమకు నోటీసులు అందిన వెంటనే వాస్తవాలను వివరిస్తూ సంజాయిషీలు సచివాలయాల్లో ఇచ్చినా వాటిని పరిగణిలోకి తీసుకోలేదని వాపోతున్నారు. ఇదేమని అడిగితే మాకు ఆ ఆప్షన్ ఇవ్వలేదని అక్కడి అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**9 సంవత్సరాల నుండి తీసుకొంటున్న పింఛన్‌ను తొలగించారు :** భర్త చనిపోయిన తరువాత గత 9 సంవత్సరాల నుండి తీసుకొంటున్న పింఛన్‌ను నీ కొడుకు ప్రభుత్వ ఉద్యోగి అని లేనిపోని కారణంచూపి తొలగించారని పట్టంలోని 14వ వార్డు (2వ సచివాలయం)కు చెందిన వితంతు మహిళ ఈడిగ సరోజమ్మ అవేదన వ్యక్తం చేస్తోంది. తన కొడుకు ఇదివరకు ప్రభుత్వాసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిన సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుండగా గత ఏడాది ఆగస్టులోనే ఉన్న ఫలంగా ఉద్యోగం నుండి తొలగించార ంది. ఉద్యోగం తొలగించడం తో ప్రస్తుతం తన కొడుకు రోజువారి కూలీగా పనిచేస్తుం డగా నీ కొడుకు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా దంటూ ఉ న్న ఒకే ఒక్క ఆధారమైన వితంతు పింఛన్‌ను తొలగిం చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేసింది.

**అర్హుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలి :** అకారణంగా తొలగించిన అర్హుల వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పింఛన్లను వెంటనే పునరుద్ధ రించాలని టీడీపీ డిమాండ్ చేసింది. స్థానిక మండల తహశీల్దార్ కార్యాల యంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఈ మేరకు ఆ పార్టీ నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ పదుల సంవత్సరాలుగా వస్తున్న పింఛన్లను నిబంధ నల పేరు తో ఇలా తొలగించడం దారు ణమని వాపోయారు. తొలగించిన పింఛన్లను పునరుద్ధరించకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, టీడీపీ నాయకులు మోపిడి గోవిందు, ఈడిగ వేణుగౌడ్, వరప్రసాద్, తాజు ద్దీన్ తదితరులు ఉన్నారు.

**నిబంధనల మేరకే పింఛన్ల తొలగింపు :** పింఛన్ల తొలగింపు విషయమై ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను అనుసరించే అనర్హుల పింఛన్లు తొలగించబడ్డాయని పేర్కొన్నారు. అర్హత ఉన్నవారు సచివాలయాల్లో సరైన ధృవపత్రాలు సమర్పిస్తే పింఛన్లు పునరిద్ధరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.



అకారణంగా తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలని స్పందనలో వినతి పత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే సీఎం జగన్ లక్ష్యం

## - వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 1 ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రహమత్‌నగర్‌కు నూతనంగా మంజూరైన వైఎస్ఆర్ పెన్షన్‌కానుక లబ్దిదారులకు వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి చేతులు మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనతను సాధిస్తున్నారని కొనియాడారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అనంతపురంనగరం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందనిపేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ హసీనా బేగం, డివిజన్ కన్వీనర్ సుకేష్ తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లను పంపిణీ చేస్తున్న వైసీపీ నేత అనంత చంద్రారెడ్డి

# అధైర్యపడొద్దు.. అండగా నిలుస్తాం

## - ఇల్లుకూలిన బాధితులకు నగర మేయర్ మహ్మద్ వసీం భరోసా

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త

అధైర్య పడొద్దని అన్ని విధాలా అండగా నిలుస్తామని ఇళ్లు కూలి బాధితులకు నగర మేయర్ వసీం భరోసా కల్పించారు. నగరంలోని 43వ డివిజన్ పరిధిలోని 5వ రోడ్‌కు చెందిన లావణ్యకు చెందిన ఇళ్లు ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయింది. ఈ ప్రమాదంలో బాధితురాలు లావణ్య అత్త శివమ్మ గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మేయర్ వసీం సోమవారం కూలిన ఇంటిని పరిశలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితురాలు శివమ్మకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మేయర్ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఇషాక్, రాజేశ్వరి, నగర పాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, వైసీపీ నాయకులు దాదాఖలందర్, ఖాజా, శర్మస్‌వలి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మేయర్

# ఘర్‌ఘర్ తిరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి

## - స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై సమీక్షించిన కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 01, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఘర్ ఘర్ తిరంగా క్రింద ఆగస్టు 01వ తేది నుండి ఆగస్టు 15వ తేది వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలో వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వాహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆగస్టు 1న గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రజలకు అవగాహన కల్పిం చడం జరగా, ఆగస్టు 2వ తేదిన పింగళి వెంకయ్య ఉత్సవాలు, ఆగస్టు3న స్వాతంత్ర సమరయోధులప్రాంతాలలో సెమినార్లు, డిఇఓ, జిల్లా టూరిజం అధికారి పెనుకొండ, సబ్‌కలెకట్, ఆర్‌డిఓలతో సమన్వయం చేసుకొని నిర్వహించాలన్నారు. ఆగస్టు 4న తేదిన యూనివర్శిటీ, కాలేజి, పాఠశాల స్థాయిలో దేశభక్తి పాటలపై పోటీలను ఇంటర్మిడియట్ ఎడ్యుకేషన్, ఆర్‌ఐఓ, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, డిఇఓలు నిర్వహించా లన్నారు. ఆగస్టు 5న ప్రధాన పట్టణాల్లో దేశభక్తిని పెంపొందించే నాటకాలు, ఏకపా త్రాభినయాలు, ఆగస్టు 6న దేశభక్తిచాటే ఛాయచిత్రప్రదర్శనలు, ఆర్‌ఐఓ, డిఇఓ, డివిఈఓల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని, 7న ర్యాలీలు, 8న డ్రియింగ్, పేయింటింగ్, వకృత్వపు పోటీలు తదితరాలను ఆర్‌ఐఓ, డిఇఓ, డివిఈఓల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. 9న దేశభక్తి కార్యక్రమంపై సాంస్కృతిక ఉత్సవాలు, 10న ఇతర కార్యక్రమాలు, 11న హెరిటేజ్‌వాక్ కార్యక్ర మాన్ని సబ్‌కలెక్టర్, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు ప్రజా ప్రతినిధులతో 12న క్రీడా పోటీలు, 13నజాతీయ పథకాల వద్ద సెల్ఫీలు దిగడం, 14న స్వాతంత్ర సమర యోధుల ఇళ్ళ వద్ద వారి కుటుంబ సభ్యులకు సన్మాన కార్యక్రమం 15న పాదయాత్రలు, ఫ్లాగ్‌వ ార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. నూతన జిల్లా ఏర్పా టు తర్వాత తొలిస్వాతంత్ర దినో త్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న స్వాతం త్ర దినోత్సవ వేడుకల ను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పేరేడ్ గ్రౌండ్‌ని పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పేరేడ్ గ్రౌండ్‌లో ప్రజల కొరకు మౌళిక సదు పా యాలు, బారికేడ్ల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం తదితర వాటితో పాటు కోవిడ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు, అంబు లెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని, అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తీ చేయాలని ఆదేశించారు. వేడుకలలో ప్రభుత్వ పథకాలు, అగ్రికల్చర్, హర్టికల్చర్, డిఆర్‌డిఎ, డ్వామా, ఐసిడిఎస్, ఇరిగేషన్, హౌసింగ్, స్వచ్ఛస ంకల్పం, తదితర అన్ని శాఖల పరిధిలో అమలు చేస్తున్న వివిధ రకాల ప్రభుత్వ పథకాలను హైలేట్‌చేసేలా శకటా లను రూపొందిం చాలన్నా రు. స్టాల్స్ ప్రత్యేకంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వేడుకలు హాజ రయ్యే ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమర యో ధుల కుటుంబ సభ్యులు, ప్రజల కోసం ప్రోటోకాల్ ప్రకారం ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేయాలన్నారు. దేశభక్తిని పెంపొం దించేలా సాంస్కృ తికకా ర్యక్రమాలు నిర్వహించేందుకు పాఠశాలల విద్యార్థులను ఎంపిక చేయా లన్నారు. జిల్లా వాసులు గర్వపడేలా స్వాతంత్ర దినోత్స వ వేడుకలను నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్‌డిఓ భాగ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

# రైతులకు రుణ మొత్తాల పెంపు పంపిణీ - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, ఆగస్టు 01, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గీతామంధిరం నందు సోమవారం సహకార సంఘం పెంపు రుణాల మొత్తం రుణాలను 250 మంది రైతులకు ఏడిసిసి బ్యాంక్ చైర్మెన్ కుమారి లిఖిత మరియు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని వరుసగా మూడో సారి పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. సహాకర సంఘం అధ్యక్షులురా జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో రెండో ఏడాది ఈ రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఏడిసిసి బ్యాంక్ చైర్మెన్‌గా అతి చిన్న వయస్సులోనే బాధ్యతలు చేపట్టి సమర్థవం తంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న లిఖితను అభినందించారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని మనం చూసామని వారి కుమారుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరో రెండు అడుగులు ముందుకు వేసి రైతులకు పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయడం విషయంలో, ఉచిత ఇన్సూరెన్స్, పంట భీమా ఏ సీజన్‌కు ఆ సీజన్‌లో అందించడం, రైతుల భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు మరియు ఎరువులు సరఫరా చేయడం లాంటివి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టారన్నారు. కాబట్టి రైతాంగమంతా కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడిసిసి బ్యాంక్ చైర్మెన్ వీరాంజినేయులు, బ్యాంక్ జియం సురేఖ రాణీ, బి. యం మహాలక్ష్మీ, చలం, సూప ర్‌వైజర్ అర్చన, డైరెక్టర్ హైదర్‌వలి, సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, సొసైటి సిబ్బంది మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, పవన్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీపతినాయుడు, సర్పంచ్‌లు పంచరత్నమ్మ, యూసఫ్, రమణారెడద్ది, కృష్ణారెడ్డి, సమీవుల్లా, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి , బిసి కార్పోరేషన్ డైరెక్టర్ శంకర్, ఆలయ చైర్మెన్ ఆనంద్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, చంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతులకు రుణ పెంపు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి, చైర్మెన్ లిఖిత

# మనసున్న మారాజు

## - సరస్వతీ బిడ్డలకు బాసటగా నిలుస్తున్న లక్ష్మీపుత్రుడు - విజయబాటలో పయనిస్తున్న విద్యార్థులు



సేవలకు సత్కారం పొందుతున్న సీవీ రమణారెడ్డి



గర్భిణులకు పౌష్టికాహారం వడ్డిస్తున్న సీవీఆర్



శిరీష,శ్రీలక్ష్మి యాడికి



అఖిలారెడ్డి, బుగ్గ



రేష్మ, క్రిష్టిపాడు

తాడిపత్రి, ప్రభాతవార్తః

'సమాజం అంటేనే ఒకరి కోసం ఒకరు..ఒకరి మీద ఒకరు నప్రత్యక్షంగానో, పరోక్షంగానో కచ్చితంగా ఆధారపడే సమిష్టి జీవనం.' ఈ జీవన సూత్రాన్ని నమ్మి తనకు ఇంతటి ప్రత్యేక గుర్తింపును ఇచ్చిన సమాజాన్ని గుర్తుంచుకొని మళ్లీ సమాజానికే ఇచ్చేస్తున్న సీవీ రమణారెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సమాజంలో చాలా మందికి సిరిసంపదలున్నా వాటిని తోటివారికి వెచ్చించే సహృదయం కొద్దిమందికే ఉంటుందని ఆయన నిరూపిస్తున్నారు. ఆయన సాయం పొంది విజయబాటలో పయని స్తున్న పలువురు విద్యార్థులు, వాటి తల్లిదండ్రుల మనోభావాలు వారి మాట ల్లోనే..!

**ఃదిక్కులేని మాకు పెద్ద దిక్కయ్యారుః శిరీష, శ్రీలక్ష్మి.**

సాధారణ చదువు పూర్తి చేయడమే కష్టంగా ఉన్న మాకు విలువైన విద్యను పొందడానికి ఆయన అందించిన ప్రోత్సాహం,ఆర్థిక సాయం వెలకట్టలేనివి. సామాన్య మధ్య తరగతి విద్యార్థులే కాదు ధనవంతుల పిల్లలకు కూడా దక్కని వైద్య విద్యను సొంతిల్లు కూడాలేని మాలాంటి నిరుపేద కుటుంబానికి దక్కేలా చేశారు. ఒకరు ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి, మరొకరు ప్రత్యేక కంప్యూటర్ విద్యను పూర్తి చేసి జీవితంలో స్థిరపడటానికి ఆయన ఎంతో సాయం చేశారు. అయినవారే ఆదరించని నేటి పరిస్థితుల్లో దిక్కులేని మాకు ఆయనే పెద్ద దిక్కయ్యారు.

**ఃకల నిజమయ్యేలా ప్రోత్సహిస్తున్నారుః అఖిలారెడ్డి తల్లిదండ్రులు, బుగ్గ.**

రూ. 15 వేల వేతనంతో జీవనం సాగిస్తున్న మాకు మా ఏకైక కూతురు అఖిలారెడ్డిని సీఏ చదివించడం తలకు మించిన భారంగా మారింది. వేరే మార్గం వైపు వెళదామంటే మా కూతురు పట్టుదల చూసి మార్గం మార్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో సీవీ రమణారెడ్డిగారి గురించి తెలుసుకొని మా కూతురు చదువు విషయం వివరించి సాయమడిగాం. ఆయన మా కూతురు పట్టుదలను అన్ని విధాలా పరిశీలించి ఆర్థిక సాయం అందించడానికి అంగీకరించారు. రూ. లక్షలు వెచ్చించి సీఏ పూర్తి చేసేలా సాయమందించడంతో ప్రస్తుతం మా కూతురు మాస్టర్ మైండ్స్ గుంటూరులో సీసీ చదువుతోంది. ఆయనిచ్చిన ప్రోత్సాహం వెలకట్టలేనిది.

**ః ఆయన సాయం తోనే సివిల్స్ పరీక్షల శిక్షణ పొందుతున్నానుః రేష్మ, క్రిష్టిపాడు.**

మా నాన్న మరణించడంతో చిన్న అంగడి ద్వారా మా అమ్మకు వచ్చే సంపాదనతో నన్ను, నా చెల్లిని చదివించింది. కష్టపడి బీటెక్ పూర్తి చేసిన నాకు సివిల్స్ సాధించాలనేది ఓ కల. ఆ కలను రాయలచెరువుకు చెందిన మా బంధువుల ద్వారా సీవీ రమణారెడ్డిగారి దృష్టికి తీసుకొనిపోయాను. ఆయన నా విద్యాప్రగతిని, నా సంకల్పాన్ని చూసి నాకు సివిల్స్‌కు శిక్షణ ఇప్పించడానికి ఆయన ముందుకు వచ్చారు. శిక్షణ ఫీజు పూర్తిగా చెల్లించి బెంగళూరులో శిక్షణనిప్పిస్తూ వసతి గృహం ఫీజు కూడా ప్రతి నెల క్రమం తప్పకుండా చెల్లిస్తూ నన్ను బాగా ప్రోత్సహిస్తున్నారు. విద్యాసక్తి ఉన్న పిల్లలకు తల్లిదండ్రుల నుంచి కూడా ఇంత ప్రోత్సాహం లభించదేమో అనిపిస్తోంది.

# సాయం చేయండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - పెన్షనర్ల సమావేశంలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 1 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనకు సాయం చేసి గెలిపిస్తే మీ సమస్యల పరిష్కారానికి తోడుగా నిలుస్తానని వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి పెన్షనర్లను కోరారు. ప్రభుత్వ పెన్షనర్ల జిల్లాకార్యవర్గ సమావేశాన్ని సోమవారం నగరంలోని ఎన్‌జిఓ భవన్‌లో నిర్వహించారు. పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్నగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి ప్రస్తుత ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి ఎన్‌జిఓ సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర అధ్యక్షునిగా సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కా రానికి అనేక పోరాటాలు చేసి అనేక జీవోలను సాధించారన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో మీరంతా అండగానిలిచి మా నాన్నను ఎమ్మెల్సీగా గెలిపిం చారన్నారు. అలాగే ప్రస్తుత ఎన్నికల్లో తన గెలు పుకున సహకరించాలని, ముఖ్యమంత్రి జగన్‌మో హ న్‌రెడ్డి దృష్టికి పెన్షనర్ల సమ స్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అక్టోబర్‌లో జరగనున్న ఎమ్మెల్సీ ఓట్ల ఎన్‌రోల్‌మెంట్‌లో ప్రతి ఒక్కరూ నమోదు చే యించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలోపలువురు నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

# అర్హులైన ప్రతి ఒక్కరికీ అడిగి మరీ పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం

## - శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె, ఆగస్టు 1 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలంలోని పెనకచెర్ల డ్యాంలో హెచ్‌ఎల్‌సి కెనాల్ నీటి విడుదల చేసి కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నీటిని విడుదల చేస్తూ నియోజకవర్గ పరిధిలోని మండలాలకు ఆయకట్టు రైతులకు సకాలంలో నీటిని అందించి రైతన్న అభివృద్ధికి తోడ్పడే విధంగా జగనన్న ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే డ్యాం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆగస్టు 1తేదీ నీటి విడుదలచేసినటువంటి దాఖాలు లేవని గత ప్రభుత్వాలు నవంబర్ డిసెంబర్ మాసాలలో నీటిని విడుదల చేసి అరకొర పంటలతో కొందరు రైతులు పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఆరు మండలాలకుగాను 2,030 కొత్త పెన్షన్లు మన జగనన్న ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పడానికి గర్వపడుతున్నానన్నారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లుప్రతి సంవత్సరం పెన్షన్ రూ.2000 నుంచి రూ.250 పెంచుతూ వెళ్తున్నారని, ఇలా 2024 జనవరి వచ్చే సరికి పెన్షన్ 3వేలు అవుతుందని ప్రజలు హర్ష ధ్వానాల మధ్య తెలిపారు. వైకాపా నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు లా అదిస్తాం.. ఇదిస్తాం.. అని అబ్బాలు చెప్పకుండా ప్రజా సంక్షేమంలో సరికొత్త ఒరవడి, రాజకీయా లకు సరికొత్త నిర్వచనంచెబుతూ ఉన్నది ఉన్నట్టు, చెప్పింది చెప్పినట్లు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి